

విజయా కంబైన్స్ రిలీజ్.....

ప్రగతి పిక్చర్స్ చిత్రం

విధివిలాసం



దర్శకత్వం: చాణక్య

సంగీతం: మాష్టర్ వేణు

నిర్మాత: సి.వి.ఆర్. ప్రసాద్

సాంకేతిక నిపుణులు :

మాటలు	:	నార్ల చిరంజీవి, అప్పలాచార్య
పాటలు	:	నార్ల చిరంజీవి, అప్పలాచార్య, కొనకళ్ళ వెంకటరత్నం, బి. వి. నరసింహారావు
సంగీతం	:	మాష్టర్ వేణు
నేపథ్య గాయకులు	:	మోహన్‌రాజు, చిత్తరంజన్, విజయలక్ష్మిశర్మ, రామలక్ష్మి, పుష్పలత
నేపథ్య వాద్య సంగీతం	:	ది హైదరాబాద్ ఫిలిం టాలెంట్సుగిల్డు
కళ	:	వి. సూరన్న బి.ఏ.
మేకప్	:	చౌదరి, మాధవరావు, సత్యం
నృత్యం	:	వి. జె. శర్మ
ఛాయాదర్శకులు	:	కమల్‌ఘోష్
శబ్ద దర్శకులు	:	పి. కృష్ణరాజు **L.S.E. (Dmpet)**
ఎడిటింగ్	:	ఎ. వెంకటేశ్వరరావు
స్టూడియో	:	శ్రీ సారధీ స్టూడియోస్ (హైదరాబాద్)
ప్రాసెసింగ్	.	ఎస్. రాజన్న
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	:	జి. వి. కృష్ణారావు
స్టిల్స్	:	టి.యన్. పిళ్లై (గేలార్డ్సుస్టుడియో) హైదరాబాద్
పేపర్ పబ్లిసిటి	:	విజయా పబ్లిసిటీస్, విజయవాడ
పబ్లిసిటీ డిజైనర్సు	:	స్టూడియో ఈరంకి
ఎసోసియేట్ డైరెక్టర్	:	ఈరంకి శర్మ
సహ నిర్మాత	:	సి. దేవ్‌కిషోర్

నిర్మాత :

సి. వి. ఆర్. ప్రసాద్

దర్శకత్వం :

తాపి చాణక్య

గాంధీజీ బ్యాలేలో : గాంధీజీ — బి. సి. వాడియా &
డి. కె. గోపాలరెడ్డి & పార్టీ
(రవీంద్ర నాట్య కళాసమితి) [బొల్లారం]

శ్రీ గాయత్రి ప్రెస్, విజయవాడ-3. ఫోన్ : 7064

ప్రగతి పిక్చర్స్ వారి

"విధి విలాసం"

కథా సంగ్రహం :

విధి చాలా విచిత్రమైంది. మనుషుల జీవిత కథలు, వింత ధోరణిలో మలుస్తూ, మారుస్తూ ఉంటుందది.

నా పేరు క్రిష్ణ. నేనొక యింజనీరుంగ్ స్టూడెంటును. మెస్‌లో మాకు వండిపెడ్తూ కన్నతల్లిలా చూసుకునే శేషమ్మగారు తప్ప నాకు వేరే ఎవరూ లేరు.

నిర్మల, చదువూ సంస్కారం ఉన్న పిల్ల. విధి ప్రేరేపణవల్లే ఆమె నా జీవితంలో ప్రవేశించిందనుకుంటా !

ఒకనాడు, ఆత్మహత్యా ప్రయత్నంలోవున్న ఆమెను నేను రక్షించాను. బ్రతుకుమీద కలిగిన నిరాశే ఆమెను ఆత్మహత్య వలకూ నడిపించిందని, ఆమె ఒక అనాథ అనీ తెల్సుకున్నాను. బ్రతుకుమీద ఆశ కల్గించి, శేషమ్మగారింటికి తీసుకెళ్ళి అప్పగించాను. ఆ నాటితో శేషమ్మగారికి, కన్నబిడ్డలులేని కొరత పూర్తిగా తీరిపోయింది. నిర్మల కూడా త్వరలో ఆమె ఆదరణా, నా అనురాగం పొందగల్గింది. నిజానికి, ఆమె సహకారం, ప్రోత్సాహం వల్లనే నేను పరీక్షలు ఫస్టుక్లాసులో ప్యాసవ్వగలిగాను.

ఆ వూళ్ళోనే వుంటున్న కామేశం అనే కంట్రాక్టరు, తన కూతురు (లలిత)ను ఎలాగైనా నాకిచ్చి పెళ్ళి చెయ్యాలని చూశాడు. అందుక్కావల్సిన ప్రయత్నాలు చాలా చేశారు. ఆ తండ్రీ కూతుళ్ళ డాంబికం, డబ్బుకన్నా - నిర్మల నిరాడంబరత్వం, నిశ్చల తత్వం నన్ను బాగా ఆకర్షించాయి. అందుకే గుట్టుగా నిర్మలను పెళ్ళి చేసుకున్నాను. ఆ సంగతి తెలిసి, కామేశం కళ్ళెర్ర చేశాడు. లలిత నివ్వెరపోయింది.

నాకు జూనియర్ ఇంజనీరుగా వచ్చి చేరమని ఆర్డర్సు వచ్చాయి. నిర్మల నేనూ, శేషమ్మగారితో సహా, ఆ వూరినుంచి మకాం మార్చేశాం. మా దాంపత్యం మూడు పువ్వులూ ఆరు కాయలుగా ముచ్చటగా సాగిపోతూంది. మా పక్కింట్లో నా చిన్ననాటి స్నేహితుడు రామారావు, వాడి భార్య రాధ ఉండేవారు. రామారావు ఆ వూళ్ళో ఒక బడిపంతులు. మా రెండు సంసారాలు ఎంతగానో కలిసిపోయాయి. ఒక శుభ ముహూర్తాన నిర్మల, రాధ ఒక్కసారే తల్లులౌతారని తెలిసి ఎంతో సంతోషపడ్డాం. మా చిన్నప్పటి గురువుగారూ, రిటైర్డు యింజనీరు జగన్నాథంగారు ఆ వూళ్ళోనే వుంటూండేవారు. తీరా తండ్రులమై మురిసి పోవాల్సిన సమయంలో నేనూ, రామారావు క్యాంపుకు వెళ్ళాల్సి వచ్చింది. నిర్మల రాధలకు మేము ధైర్యం చెప్పి వెళ్ళిపోయాం.

నేను క్యాంపులో వుండగా, మా వూరి ప్రాంతాల్లో వరదలు ముంచుకువచ్చాయని, ఎంతో నష్టం కల్గిందనీ, యిళ్ళూ వాకిళ్ళూ కూలిపోయాయని విని పరుగెత్తుకొచ్చాను. వచ్చిచూస్తే ఏముంది? కూలిపోయిన నా యింట్లో, కన్నతల్లిని మరిపించిన శేషమ్మగారి శవం కనిపించింది. చిన్నప్పటినుంచీ నేనూ నిర్మలా ప్రేమగా పెంచిన టామీ (కుక్క) దొరికింది. నిర్మల ఏమైందో, రామారావు కుటుంబం ఏమైందో తెలియలేదు. విధి చేసిన విపరీతానికి బాధపడటంకన్నా, నేనేమీ చెయ్యలేకపోయాను. టామీని తీసుకుని హాస్పిటల్స్ అన్నీ తిరిగాను, నిర్మల జాడ కనుపిస్తుందేమోనని. ఒక హాస్పిటల్లో, నిర్మల ఆడపిల్లను కని, చనిపోయిందని తెల్సింది. డాక్టరు, ఒకప్పుడు నిర్మలకు ప్రజంట్ చేసిన లాకెట్ చూపించాడు. నిర్మలకు ప్రతిరూపంగా నిల్చిన, పసిబిడ్డను అందించాడు. ఆ బిడ్డతో, టామీతో, అంతులేని ఆవేదనతో మళ్ళీ జీవిత పథంలో ప్రయాణం సాగించాను. నా బిడ్డకు జ్యోతి అని పేరు పెట్టుకున్నాను. జ్యోతికోసమే బ్రతికి, ఉద్యోగం చేస్తున్నాను.

ఒకరోజు, కాలక్షేపానికి, జ్యోతిని వెంట బెట్టుకుని, జీపులో వేటకు వెళ్ళాను. దార్లో జ్యోతికి యాక్సిడెంట్ అయ్యింది. హాస్పటల్‌కు

తీసుకు వెళ్తూండగా, లలిత కనిపించింది. జ్యోతి కోలుకోవటానికి సాయపడింది. నేను వూళ్ళోవున్నా లేకపోయినా జ్యోతిని, లలితే చూచుకొనేది. కొన్నాళ్ళకు జ్యోతి లలితను విడిచివుండలేని పరిస్థితికివచ్చింది. తల్లి లేని లోటు ఆమె ద్వారా తీర్చుకోవాలని ఆ పసిబిడ్డ ఆశించటంలో తప్పు లేదనిపించింది. లలితకోర్కె కాదనలేక, జ్యోతి మనసు కష్టపెట్టలేక, లలితను పెళ్ళి చేసుకోడానికి నిర్ణయించుకున్నాను.

కొన్నాళ్ళకు యెప్పుడో విడిపోయిన రామారావు కలిశాడు. యింతలో లలిత యెక్కణ్నుంచో వచ్చింది. ఆమె మెళ్ళో ఆనాడు నిర్మలకు ప్రజంటు చేసిన లాకెట్ చైన్ పెట్టబోతూండగా, మా టామీ మీదపడి ఆ గొలుసు లాక్కు పారిపోయింది. నేను తుపాకీ తీసుకుని దాని వెంట పడ్డాను. అది నేరుగా నన్ను ఒక యింట్లోకి తీసుకెళ్ళింది. ఆ యింట్లో అడుగు పెట్టగానే, నాకళ్ళను నేను నమ్మలేకపోయాను. సంతోషం, సంతాపం ఒక్కసారే కలిగినయి. ఆ యింట్లో, ఆనాడు చనిపోయిందనుకున్న నిర్మల చావు బ్రతుకుల మధ్య కన్పించింది. ఆమెకెవరో విషం పెట్టారని అక్కడున్న డాక్టరు చెప్పాడు.

ఆమెకు విషం పెట్టిందెవరు ?

ఆనాడు నిర్మల చనిపోయిందనుకోడానికి కారణం యేమిటి ?

యెక్కడ బ్రతికింది ? యెలా బ్రతికింది ?

ఇప్పుడామె బ్రతుకుతుందా? మళ్ళీ నా జీవితం చిగురిస్తుందా?

ఒక్క క్షణంలో నాలో పుట్టిన యీ ప్రశ్నలకు సమాధానాలు

వెండి తెర మీద చూసి ఆనందించండి.

అసలు కథ అందులోనే వుంది.

తప్పక చూడండి!

★ పాటలు ★

పాట నెం. 1

విధి విలాసమేలే – అంతా విధి విలాసమేలే
అది బలీయమేలే – దాని – వేగమాగదులే
భయము ఎందుకు? – భయము ఎందుకు?
నడువు ముందుకు
కాలానికి హృదయం లేదు – కన్నీటికి విలువేలేదు !
జరిగేదేదో జరుగకపోదు – జగతిని నడిపే దైవంకలదు !!
మనసుండటమే మనిషికి శిక్ష – అది వుండటమే నీతికి రక్ష
చనిపోదామని నీవనుకున్నా – చావుకు నీపై దయయే రాదు
మనసుండటమే మనిషికి శిక్ష – అది వుండటమే నీతికి రక్ష !!

పాట నెం. 2

వల్లారి బాబోయ్ కావురోరయ్యా ! – జరుగు జరుగుమన్నా !
నే జరగలేనన్నా ! – కొండకి పోవాల ! పువ్వులు తేవాల !
నంది వాహనా గజాననా –మూషిక వాహన గజాననా
భాయీ భాయీ గజాననా ! – పార్వతి నందన గజాననా !
మాపిసేలకి సరాసరి ! – తోపు సేలకి వత్తావా ! హై !
కంచె సాటునా కూకోసి – మంచి సెడ్డా ఇంటావా? అహ
కూకోమంటే ఎట్టయ్యో – కూడు కూరా వండద్దా (మరి)
అయ్యో రామ ఏందయ్యో – ఆనకమళ్ళొ రావయ్యో !!
అయ్యో రామ — అమ్మో కామాక్షమ్మ తిరుణాళ్ళగటా ఆ.. ఆ..
ఎగువ యాదగిరి దిగువ జొన్నవడ – మా ఇంటో అందరు ఎల్తారంటా
ఒంటిగ నన్నే వుంచేరంటా !
అయితే ఇంకేం ! అయిసరబజ్జా !
అదును దొరికింది అడ్డుసెప్పకా – ఆయాళకి నేనాడికి వస్తా !!

పాట నెం. 3

మనసు చేసిందంటే పైన – అసలే మతిపోతది పిల్లా !
సని చెడినట్లుంటది లోలోన – ఓ చక్కని చుక్కా !
సని చెడినట్లుంటది లోలోన–
మనసు చేసిందంటే పైన –అసలే మతి పోతది మావా !
సని చెడినట్లుంటది లోలోన –ఓ ముద్దుల మావా !
సని చెడినట్లుంటది లోలోన

మబ్బుతెరల మసకలలోన – మంచుపొగల మెలికలలోన
మనసేటో సిక్కడినట్లే – మనేద కుదిపేస్తది లోన–
పసుపాడిన పైరులె నడుమా – పడగెత్తిన సన్ననితోవ
నువు మసిలే చెలకలవంకే – నురగలు కక్కే నది యేమో–
కోవెల చిరుగంటలు చెవిలో – కావాలని కత కలిపించీ,
మన యిద్దరినీ మురిపిస్తే – మరులు గొలిపి తెగబులిపిస్తే!–
ఏటి మలుపులో ధనసల్లే – తోట వొడలు విరిచిన వేళ
ఆ నాటి మన పరాసికాలు – నవ్వుతాలె అంటది మెరుపు–

పాట నెం. 4

ఆగవోయి ఒకసారి – వెళ్ళిపోకు వేసారి
కనిపించినదే నిజమనుకుంటే – విధి శాపానికి బలియౌతావు
విధి విలాసమేలే–అంతా – విధి విలాసమేలే
అది బలీయమేలే–దాని వేగ మాగదులే
తిరిగి చూడవోయీ – వెను తిరిగి చూడవోయీ
నీ వెనుకే నీ నీడ వున్నదోయీ

సీతారాములు విడిపోలేదా? – నలుడే దాస్యము చేసెనుకాదా?
విధి ఎవరిని విడిచినదోయీ – అది చెప్పిన కథలెన్నో వున్నాయి
నొసటిరాతలు సరిగావుంటే – మనసు కోతలు మనుషులకుండవు
కాలం ఎదురై నిలిచిందంటే – కల్లే నిజమై కనబడుతుంది

పాట నెం. 5

కృష్ణా! కృష్ణా! కృష్ణా! –
నా రాత ఇలా, నలుగురిలో – నవ్వుల పాలేనా?
కలత లేని వలపులో – మెలకువ కరిగినవాడు;
కానరాడు–నాపై, తన కలలనిక నిలిపేడు–
లోకానికి వింత నాతోగల వలపంతా!
ఏడ దాగినావో అని – ఎల్లెడ వెదకుతు నేను
ఎచట దాచితివే దొంగనని – ఎల్లరు నన్నడిగేరు–
ఏడకేగినావో మరి – ఏడకేగినావో!
సరసనున్న వేళ నా దొర, నేనొకటని పొగరు! – జాడ తెలియదాయె
ఇక రాడని ఒకటే బెదురు –ఏక మనసు కోత
ఒక ఏటికి ఎదురీత!–కృష్ణా! కృష్ణా!!

పాట నెం. 6

బరువైనదీ రేయీ
కరువైనదీ హాయీ
కనుమూయలేను-శిలనైన కాను!!
విను వీధినేలే రాజా! నా రాజు ఏడీ?
కనిపించితే నా గాథా వినుపించుతావా?
వివరించు బాల - లేత మనసే
గమనించలేవా ॥బరు॥
ఏమేమో ఊహాగానం చేశాను నాలో
నా పాట ముగిసేలోగా-చెయిజారె వీణా! చెయిజారె,
వీణ తునక ఒకటే
నే దాచుకున్నా ॥బరు॥
మనలేని మమకారంతో వెదికాను లోకం
ఎటు పోయినావో ఏమో—మిగిలింది శోకం!
మిగిలింది శోకం! - బ్రతికాను
నా బాబు కోసం ॥బరు॥

పాట నెం. 7

అయ్యయ్యో వొంటరిదానర ఓ మావో
రారా వోః మావో
జంటగా వొస్తివ మంచిది -
అత్తకొడుకు ఊరెళ్ళాడు
ఆరు నెలలదాకా రాడు
ముసలత్తకు రేజీకటిరో
అబ్బబ్బ - ఈ వెన్నెలరేయి - అయ్యయ్యో
మత్తు మత్తుగా కళ్ళున్నాయి
గమ్మత్తులు చేస్తున్నాయి
పూసిన గంధం ఆరింది
వేసిన పూవ్వులు వాడాయి
వెన్నెల వేడిగ మారింది - తోడులేక ఎదకాలింది
యౌవన రుచి చూపిస్తా
అరచేతికి స్వర్గం తెస్తా
కోరినదంతా ఇస్తారో
గుండె గుండె రగిలిస్తాను-

పాట నెం. **8** (ఎ)

గాంధీకి పెద్దగుడి కడతాం కడతాం
కాన్కులా చందాలు పడతాం పడతాం
ప్రజల కాళ్ళకె మేము పుడతాం గిడతాం
బహు తెల్ల టోపీలు పెడతాం పెడతాం
శ్రీ గాంధీ నామాలు మరువాం మరువాం
చందాలు ఇవ్వండి వదలాం కదలాం
సిమెంటు బదులుగ బూడిద కలిపాం
కట్టకముందే, వంతెన కూలింది – అయ్యో
ఆ వంతెన కూలిందీ–
లంచాలిచ్చి మంచాల్ వాల్చి
లక్షలు లక్షలు సంపాదించాం తెగ సంపాదించాం –
ఎగుమతి దిగుమతి ఎక్స్‌పర్ట్లమని
'కలితీ పండిట్' బిరుదంయిచ్చారు.
దొడ్డ బిరుదంపట్టాము
ఉడతా భక్తిగ మిము సేవింపగా
ఉరుకున పరుగున పడి వొచ్చామండి
జై కొట్టిమూర్ఖుల్ని రెచ్చగొడుతుంటాము
చందాల్ని కాజేసి మేడలను కడతాము
లాడ్జీలు క్లబ్బులూ నడుపుతూ వుంటాము
రౌడీల్ని గూండాల్ని మేపుతూవుంటాము
దారి తప్పిన స్త్రీల బిజినెస్సు పెట్టాము
దండిగా మొండిగా లక్షలార్జించాము
మీ రక్తమును–ప్రజలారా
మీ రక్తమును మేము దానమిస్తుంటాము
మిము గొల్వ వచ్చాము–ఘన దేశ భక్తులం!
చిల్లర మంత్రికి చెల్లెలి కొడుకుని
ఎస్సెల్సీలో ఏడేళ్లున్నా!
ఎమ్మెల్యేకొరక ఆఫరు వుంది
లక్షల కట్నం బేరం వుంది!
కాలక్షేపం కలిసొస్తుందని
ఈ విరాళాల వేటకు వొచ్చా!
ఎప్పటికైనా మంత్రిని అవుతా
ఇప్పటినించే చందాలివ్వండి! ఫోంచేస్తుంటాను

ఎందుకయ్యా వొచ్చినావు? ఓ గాంధీ నీవు
ఎవరి కొంపా కూల్చుతావు ఓ గాంధీ!
చచ్చి స్వర్గాన్నుండలేవా? ఓ గాంధీ మాకు
చిచ్చు పెట్టగ వొచ్చినావా ఓ గాంధీ!
తాడి చెట్టంతగుడి తక్షణం కట్టించి
నిలువెత్తు నీ బొమ్మ నీటుగా పెట్టించి
రాళ్ళ రప్పల పైన రాయిస్తు నీ పేరు
నిత్య నైవేద్యాలు నీకె పెట్టిస్తురా!
శాంతి శాంతంటావు సత్యమంటావు
హింస వొద్దంటావు ఎందుకొచ్చిన ఖర్మ?
మంత్రాలతో చింతకాయలిక రాలవు
మా మాటవిని మనసు మార్చుకొని వెళ్ళిపో
మా పొట్టపై దెబ్బ కొట్టొద్దు కొట్టొద్దు
మా బ్రతుకు తెరువుల్ని పాడుచేయొద్దు
వచ్చినా దోవనె మళ్లి తిరిగెళ్ళిపో
వెళ్ళిపో! వెళ్ళిపో! వెళ్ళిపో! వెళ్ళిపో!

పాట నెం. **8** (బి)

ఆగండి! దేశద్రోహులారా! ఆగండి!
బాపూజీ జిందాబాద్ ఇన్‌క్విలాబ్ జిందాబాద్
చాలు చాలు మీ ఆగడాలు ఆపండి
మహాత్ముని మాటలు మరుచుట తగదండీ
భారత జాతికి జీవంపోసీ-బానిస బ్రతుకులు బాపిన దైవం
బాపూజీ మన బాపూజీ జిందాబాద్
మానవులందరు ఒక్కటనీ — మంచిని మదిలో పెంచమనీ
దేశంకోసం బ్రతకమనీ — బోధించెను మన బాపూజీ
బాపూజీ మన బాపూజీ జిందాబాద్.
సోమరితనమును మానాలీ-శాంతి అహింసలు స్థాపించాలీ
ప్రగతి పథములో నడవాలీ ప్రతిమనిషీ హాయిగ బ్రతకాలి
అపుడే భారతభూమికి క్రాంతీ-అపుడే గాంధీఆత్మకు శాంతీ
శాంతి, శాంతి, శాంతి.

పాట నెం. 9

మంచివాళ్ళు యీ బాబులు
మా మంచి వాళ్ళు యీ అమ్మలు

రంగు రంగుల బుడగలు కొంటారూ
పిల్లలకిచ్చి మురిపిస్తారూ–చల్లగ మురిపిస్తారూ!
ఇల పసి పాపలె పరమాత్మలన్నారు
ఈ యింటికి బంగరు దీపాలన్నారు
పిన్నా పెద్దలు మెచ్చే బుడగలు
వన్నె చిన్నెల వెన్నెల ముద్దలు – లా లా లా
పాల బుగ్గల బాలలకిస్తే – పకపక నవ్వులు కురిపిస్తారూ
అల్లరిచేసే పిల్లల కిస్తే – అల్లరి గిల్లరి జాస్తానె–లా లా లా
కల్లాకపటం తెలియని పాపలు–అల్లీ బిల్లీ యని తిరిగేరూ
కొట్టుకున్ననూ తిట్టుకున్ననూ
ఇట్టే కలిసి ఒకటై పోతారు – లా లా లా
గుళ్లో దేవుడు గుడికే అందం–ఊళ్లో పిల్లలు ఊరికే అందం
అందంచందం తెలిసిన పెద్దలు అన్నీ మాపిల్లలకే యిస్తారు
పిల్లలకే యిస్తారు – లా లా లా

పాట నెం. 10

విధి విలాస మేలే – అంతా విధి విలాస మేలే
అది బలీయమేలే – దాని వేగ మాగదులే
అనుబంధానికి ఆవేదనకూ – కనిపించని ఒక సంకెల వుంది
ఆవేదన వలదనుకుంటె – అనుబంధానికి అర్థం లేదు!
చీకటిలోనే వెలుగు పుట్టును – చింతనలోనే దొరుకును సుఖమూ
ఆశ నిరాశల కలగలుపే – ఈ మానవ జీవిత మోతుంది!!

నటీనటవర్గం :

కృష్ణ,

నాగభూషణం,

పెరుమాళ్ళు,

పద్మశ్రీ రేలంగి,

పద్మశ్రీ నాగయ్య,

ఈ. శీతారామయ్య,

విజయనిర్మల,

విజయలలిత,

నిర్మల,

సూర్యకాంతం,

సువర్ణలత,

మాష్టర్ రాము బేబి శ్రీదేవి

సాబు

(కుక్క)

డిస్ట్రిబ్యూటర్స్ :

ఆంధ్ర & సీడెడ్ :

విజయకంబైన్స్.

నైజాం :

మరిడేశ్వరరావు & కంపెనీ, సికిందరాబాద్